

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం 27 జూలై 2026 పేజీలు : 8

# పర్యటనలు కాదు.. సింగరేణికి రావాల్సిన బకాయిలు సాధించాలి



సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్ బోర్డ్ మెంబర్ కామ్రేడ్ మంద నరసింహారావు

# ఇచ్చోడ లో ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి పూజలు



ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి ముగింపు పూజలు నిర్వహించారు.అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలకేం ద్రంలో స్థానిక హనుమాన్ సాయిఆలయంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి పీఠానికి గతవారం రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వాహన దొంగతనాలకు పాల్పడే
# ముఠా గుట్టు రట్టు








కేసును చేదించిన నేరడిగొండ పోలీసులు 16 మంది నిందితులపై కేసు

పది మంది అరెస్ట్ -- ఆరుగురు పరారీ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

దొంగిలించిన 7 మోటార్ సైకిల్స్, 3 ఆటోలు, 1 కారు, ఒక కత్తి, 8 మొబైల్ ఫోన్స్, 1500 నగదు స్వాధీనం

దొంగలించిన 7 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోల విలువ దాదాపు 17 లక్షలు

ప్రతి ఒక్కరూ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

# విద్యార్థులు,నిరుద్యోగ యువత పోరాట ఫలితమే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26, (ప్రజా జ్యోతి)** నీట్ పరీక్ష పేపర్ లీకేజికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని దేశవ్యాప్తంగా విద్యార్థులు- ప్రజాస్వామిక వాదులు, ప్రతిపక్షాల ఆందోళనల ఫలి తంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేష్ స్పష్టం చేశారు. ఇది ముమ్మాటికి విద్యార్థుల పోరాట ఫలితం అని అభినందిస్తూ ఆది వారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ హాయంలో ఇప్పటికే మూడు దఫాలుగా పేపర్ లీకేజీలు కావటం వల్ల లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఆందోళనలకు గురయ్యారని, పదుల సంఖ్యలో ఆత్మ హత్యలకు పాల్పడ్డారని, వందలాది విద్యార్థులు లాఠీ చార్జీలకు గురై తీవ్రమైన గాయాలతో హాస్పిటల్ పాల వటం ఎంతో ఆవేదన కలి గించిందని గోడం గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు. లీకేజీలు జరిగిన వెంటనే కేంద్రమంత్రి ధర్మేంధ్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి తన మంత్రి పదవికి రాజీనా మా చేసి ఉంటే ఇంత మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉండేది కా దని గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో న్యాయం కోసం పోరాడిన విద్యార్థుల పై దాడులు జరిగేవి కావని అన్నారు. భవిష్యత్తులోనూ ఇదే ఉద్యమ స్ఫూర్తితో విద్యార్థులు- నిరుద్యోగ యు వత ప్రజాస్వామిక శక్తులు ఐక్యంగా విద్యారంగ సమ స్యల పరిష్కారం కోసం ప్ర జాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం మరిన్ని పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా నీట్ యంత్రాంగాన్ని తొలగించాలని, విద్యావ్య వస్థలో సమూల మార్పులు తీసుకు వచ్చి ఎన్టిఏను రద్దు చేయాలని, పోలీసులు,ఆర్ఎస్ఎస్ ముకలా ఆకృత్యాలపై విచారణ జరిపి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని,ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి అమరుల కుటుంబాలకు పూర్తి న్యాయం జరిగే వరకూ ఈ ఐక్య పోరాటం ఆప వద్దని కోరారు. 12 ఏళ్లుగా అన్ని వ్యవ స్థలను భ్రష్టు పట్టించిన కేంద్ర ప్రభుత్వానికి తోడు న్యాయ వ్యవస్థతో సహా ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా ముద్ర వేయడం, ఊపా చట్టాలతో వేలమందిని కటక టాలవెనక్కితోయడం మొన్నటికి మొన్న విద్యార్థుల ధర్నాను విచ్ఛిన్నం చేసిబయో త్వాతం సృష్టించేందు కు జాతీయ భద్రతా చట్టం ఎన్ ఎస్ ఎను ప్రయోగించటం, మూక దాడుల హత్యాకాండ తదితర క్రూర అణిచివేత చర్యలను తెరపైకి తీసుకు వచ్చారు. ఇటువంటి భయానక యంత్రాంగానికి ఎదురొడ్డి నిలిచిన విద్యార్థుల అసాధారణ పోరాట పటిమకు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తరపున జేజేలు తెలుపుతున్నాం అన్నారు. ఇది దేశ ప్రజాస్వామిక శక్తులకు ఉత్తేజం గా,ఫాసిస్టు స్వభావ భావజాలాన్ని ప్రశ్నించేదిగా మరొకసారి రుజువైందని గోడం గణేష్ స్పష్టం చేశారు. కాక్రోచ్ (బొద్దింకలు) చేసిన విద్యార్థి ఉద్యమం పై పాకిస్తాన్, చైనా తదితర దే శాల హస్తం ఉందని బొద్దింకల్ని నరికేస్తాం, కాల్చేస్తామం టూ విపరీత పదాలు వాడి ఎంత దుష్ప్రచారం చేసిన విద్యార్థులు ప్రజలు, పౌర సమాజం నమ్మలేదని చివరకు ఈ బొద్దింకలే అధికార పీఠాన్ని కదిలించి- దించేశాయని రాజీలేని పోరాటాలు నిర్వహించిన జెన్జీ విద్యార్థుల కు మరొకసారి తుడుం దెబ్బ రాష్ట్రకమిటీ పక్షాన ఉద్యమాభినందనలు తెలియ జేశారు. అభిజీత్ దీప్కే త్యాగం, విద్యార్థుల పోరాటం, శాస్త్రవేత్త సోనం వాంగ్ చుక్ సహకారానికి కోట్లాది ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపు తున్నాం అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో పాలకుడు సేవకుడే! యువత విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే ఏ ప్రభుత్వమైనా కాలగర్భంలో కలిసిపోక తప్పదని, ఈ పోరాటం మరోసారి రుజువు చేసిందని విద్యార్థుల రక్తపు చుక్కలకు వారి కన్నీళ్ళకు కేంద్ర ప్రభుత్వం జవాబు చెప్పాల్సి ఉందని గోడం గణేష్ స్పష్టం చేశారు.

# కొత్త రూపు దిద్దుకుంటున్న దుర్గామాత ఆలయ గాలి గోపురం





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26, (ప్రజా జ్యోతి)** స్థానిక జిల్లా ఆదిలాబాద్ కేంద్రంలోని దుర్గా నగర్ కాల నీలో శ్రీశ్రీశ్రీ నవశక్తి దుర్గామాత పీఠం వద్ద శ్రీ కిషన్ మహారాజు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించ బోతున్నటు వంటి గాలి గోపురం ఆదిలా బాద్ పట్టణానికే కాకుండా జిల్లా నలుమూలల, తెలంగాణ రాష్ట్రంలోనే కనీవిని ఎరుగని రీతిలో కొత్త రూపు దాల్చుకుంటుంది. దీనికి ఆ దివారం శ్రీ కిషన్ మ హారా జు చేతుల మీదుగా భూమి పూజ చేసి శ్రీకారం చుట్టా రు.ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబు రావు, సురేష్ చంద్ర, భక్తి మహా భలేశ్వర్ డాక్టర్. అరుణ్, భక్తులు పాల్గొన్నారు. కిషన్ మహారాజ్ మాట్లాడుతూ ఈ గాలి గోపురం నిర్మాణంలో భాగంగా అందరు కూడా పాల్గొని తమవంతుగా విరాళాలు, వస్తు, ధన రూపంలో అందజేసి అమ్మ వారి కృపా కటాక్షానికి పాత్రులు కాగలరని కోరారు. దీనికి ఖర్చు మొత్తం ఐదు కోట్ల రూపాయలు ఖర్చవుతుందని మహారాజ్ తెలిపారు. ఇందులో భాగంగానే దాతల నుండి విరాళాలుగా వస్తు .ధన రూపంలో కూడా విరాళాలు అందించాల్సిందిగా కోరనైనది ఇందులో అమ్మవారి భక్తులు అందరు కూడా తమ తమకు తోచి నంత విరాళాలు అందించి గాలిగోపురానికి నిర్మాణానికి సహకరించాల్సిందిగా కోరారు.

## హనుమాన్ మందిర్ కు ఆటోమేటిక్ టైమ్ బెల్ విరాళం



**సోనాల, జూలై 26 ( ప్రజాజ్యోతి ):**సోనాల హనుమాన్ మందిర్ లో ఈ రోజు ఆటొమెటిక్ టైమ్ బెల్ ను కీ. శే దండారి శంకర్ కుమారులు దండారి సంతోష్ ,సంజీవ్ (బ్యాంక్ మేనేజర్) విరాళంగా ఇచ్చారు.సోనాల హనుమాన్ మందిరం లో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ టైమ్ బెల్ ద్వారా ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ప్రతీ గంటకు సమయంతో పాటు ఒక భగవద్గీత శ్లోకం,అర్థం చెప్పబడతాయి. ప్రతీ రోజు ఆ రోజు వారానికి సంబంధించిన దేవుని పాటలు ఉదయం 2 గంటలు, సాయంత్రం ఒక గంట సేపు రావటం ఈ పరికరం ప్రత్యేకత. హనుమాన్ మందిరం కు ఆటోమేటిక్ టైమ్ బెల్ ను అందజేసిన దండారి సంతోష్ ,సంజీవ్ లకు గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో హనుమాన్ మందిరం పూజారి శంకరయ్య తో పాటు సుధీర్ రెడ్డి ,బద్దం రవి ఈర్ల అఖిల్ కార్తీక్ రెడ్డి దండారి శ్రీకాంత్ ,బద్దం శ్రీనివాస్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

-బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్ కుమార్



**సోనాల జూలై 26 ప్రజా జ్యోతి** ఆదిలాబాద్ జిల్లా లో విమానాశ్రయం ఏర్పాటు చేస్తామని గతంలో ఆదిలాబాద్ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, విమానాశ్రయం భూసేకరణ కోసం 2,278.14 కోట్లను మంజూరు చేయడం పట్ల బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్య క్షులు గుడాల అనీష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలోనే కాకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తోందని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు విమానాశ్రయం ఏర్పాటు కావడం వల్ల జిల్లా అభివృద్ధికి కొత్త ఊపు వస్తుందని, పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాలతో పాటు ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరుగుతాయని పేర్కొన్నారు. జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన విమానాశ్రయం నిర్మాణానికి కీలకమైన భూసేకరణ కోసం భారీ నిధులను మంజూరు చేసిన ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి ఆదిలాబాద్ జిల్లా ప్రజల తరపున, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తరపున గూడల అనీష్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఇచ్చిన మాట నిలబెట్టుకు ని ఆదిలాబాద్ అభివృద్ధికి బాటలు వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి జిల్లా ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు.

# వాహన దొంగతనాలకు పాల్పడే ముఠా గుట్టు రట్టు

కేసును చేదించిన నేరడిగొండ పోలీసులు 16 మంది నిందితులపై కేసు

పది మంది అరెస్ట్ -- ఆరుగురు పరారీ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

దొంగిలించిన 7 మోటార్ సైకిల్స్, 3 ఆటోలు, 1 కారు, ఒక కత్తి, 8 మొబైల్ ఫోన్స్, 1500 నగదు స్వాధీనం

దొంగలించిన 7 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోల విలువ దాదాపు 17 లక్షలు

ప్రతి ఒక్కరూ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు










**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26, (ప్రజా జ్యోతి)**గత కొద్ది నెలలుగా ఉమ్మడి వరంగల్, కరీంనగర్, హైద రాబాద్ జిల్లాల్లో నేరాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న ముఠా ఆటలను కట్టడి చేసి, మొట్టమొదటిసారిగా జిల్లా పోలీసులు వారిని పట్టు కున్నారు. జిల్లాలో వాహన చోరీలకు పాల్పడుతున్న ముఠా నేరాలను నేరడిగొండ పోలీసులు కేసును ఛేదించా రని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్, ఐపీఎస్ ఆదివారం పోలీస్ ఎ.ఆర్ హెడ్ కోటర్స్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈనెల 21 వ తారీఖున ఆదిలాబాద్ పట్టణంలో రిమ్స్ ఎదురుగా ఒక ఆటోను దొంగతనం చేయడానికి ప్రయత్నించిన ముఠా సభ్యులను ఎలాగైనా పట్టు కోవాలనే ఉద్దేశంతో జిల్లా ఎ స్పీ ప్రత్యేక తనిఖీలను ఏ ర్పాటు చేయడంతో, నింది తులు జులై 24 వ తేదీన రాత్రి సమయంలో కుప్టి ఘాట్ వద్ద పోలీసులు వాహన త నిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక కారులో 5 గురు వ్యక్తులు ఉన్నటు, అందులో నుండి ఇద్దరు వ్యక్తులు కారు నుండి దిగి, ఒకరు కత్తి తీసి మమ్ములనే అపుతావా, చంపుతా అని బెదిరించగా, మరో వ్యక్తి పోలీసులను నెట్టేసి కారులో తప్పించుకొని పారిపోయారు. తేదీ 25న ఆ నిందితులను ఎలాగైనా పట్టుకోవాలని వాంకిడి చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీ చేయుచుండగా అట్టి కారును అపి అందులో ఉన్న 5 గురు వ్యక్తులను అదు పులోకి తీసుకోని, విచారిం చగా నిందితులలోని ప్రధాన సభ్యులు ఎ1 యాసర్, ఎ6 సోహెల్ వాహన డ్రైవర్లుగా పనిచేస్తూ ఊర్లను తిరుగుతూ దొంగలించవల సిన వాహానాలను గుర్తించి, ముఠా సభ్యులకు తెలియజేస్తార ని, ఈ ముఠా సభ్యులు వచ్చి, ఒక కారు ను కిరాయికి తీసుకోని పార్క్ చేసి ఉన్న వెహికల్స్‌ను, తమ ముఠా సభ్యులైన 9 మంది నేరస్తు లతో కలిసి దొంగలించి ఇష్టే కర్, షైక్ అబుతాలకు అమ్మేవారని తెలి పారు. ఈ ముఠా సభ్యులైన 10 మంది నేరస్తులను ఆదివారం అరె స్ట్ చేసి వారి వద్ద నుండి 7 బైక్ లు, 3 ఆటోలు, 8 సెల్ ఫోన్స్, 1 కత్తి, 1 కారు, 150 0 రూపాయలు స్వాధీనం చే సుకోవడం జరిగిందని తెలిపారు. బహిరంగ మార్కెట్లో ఏడు ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోల విలువ దాదాపు 17 లక్షల వరకు ఉం టుందని తెలిపారు. మరో 6 మంది నిందితులు పరారీలో ఉండగా వారి కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి గాలింపు చర్యలు కొనసాగుతు న్నాయి అన్నారు. జిల్లా పోలీ సులు మొట్టమొదటిసారి గా ఈ నేరస్తులను గుర్తించి ముఠా గుట్టు రట్టు చేసినట్లు తెలి పారు. గత కొన్ని నెలలుగా నేరాలు చేస్తున్న ఎవరికీ చిక్కకుండా తిరుగుతున్న ముఠా సభ్యులను అరెస్ట్ చే యడం జరిగిందని జిల్లా ఎస్పీ పత్రికా ముఖంగా వివ రాలను వెల్లడించారు.

**అరెస్టైన నిందితులు:**

ఎ1) యాసర్ అహ్మద్ (25) రామ్‌నగర్, నిర్మల్, ఎ2) అక్బర్ ఖాన్ (21), జోహర్ న గర్ (సోఫీనగర్),నిర్మల్,ఎ3) ఉమర్ ఖాన్ (23), జోహర్ నగర్ (సోఫీనగర్), నిర్మల్, ఎ4) అబ్దుల్ ఫారూక్ (29) గుల్జార్ మార్కెట్, నిర్మల్, ఎ5) అర్బాస్ ఖాన్ (26) బుధవార్‌పేట్, నిర్మల్, ఎ6) మహ్మద్ అద్నాన్ అహ్మద్ ఏసోహైల్ (25), స్వగ్రామం బాగులవాడ, ప్రస్తుతం: సో ఫీనగర్, నిర్మల్,ఎ7) నాసిర్ బిన్ జావీద్ (25), ఆదర్శన గర్, నిర్మల్, ఎ8) ఆజామ్ ఖాన్ (33), సోఫీనగర్, నిర్మ ల్,ఎ9) షేక్ ఇఫ్తెఖార్ (30), మదీనా కాలనీ (ఆస్రాకాల నీ), నిర్మల్,(రిసీవర్), ఎ10) షేక్ అబూ తలాహా (19), ఆ దర్శనగర్, నిర్మల్,(రిసీవర్)లు అరెస్ట్ అయ్యారని తెలిపారు. ఎ11) ఇమ్రాన్, నిర్మల్,ఎ12) జైన్, నిజామాబాద్.ఎ13) జునైద్, ఆదర్శనగర్, నిర్మల్,ఎ14) సోఫియాన్, బుధవార్‌పేట్, నిర్మల్, ఎ15) ఫర్దీన్,ఎ16) అదనాన్ ఏ అయాన్‌లు పరారీలో ఉన్నారని, వారి కోసంగా లింపు చర్యలు చేపడుతు న్నట్లు తెలిపారు జిల్లాలో వాహనాలను సురక్షిత ప్రదేశాల్లో పార్క్ చేయాలని, వీలైనంత వరకు సీసీటీవీ నిఘా ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. అనుమానా స్పద వ్యక్తులు కనిపించినా లేదా వాహన చోరీలకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు, లేదా డయల్ -100కు సమాచారం అందించాలని కోరా రు. ప్రజలకు సిసిటీవీ కెమె రాల ఆవశ్యకతను తెలియ జేస్తూ ప్రతి ఒక్కరూ సిసిటీ వీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చే యాలని తెలిపారు. అదేవి ధంగా నంబర్ ప్లేట్ లేకుండ వాహనం నడిపినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తప్పు వని, ప్రతి ఒక్కరూ సరైన నంబర్ ప్లేట్లు వినియోగిం చాలని తెలిపారు. నంబర్ ప్లేట్లు చేంజ్ చేసిన, ట్యాంప రింగ్ చేసిన వారిపై చట్ట ప్ర కారం చర్యలు తప్పవని కే సులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఉట్నూర్ ఏఎస్పి రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఇచ్చోడసీఐ సిహెచ్ రమేష్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, నేరడిగొండ ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ కాలనీ నూతన కమిటీకి అభినందనలు



**నిర్మల్ జిల్లా, జులై 26,ప్రజా జ్యోతి** భాగ్యనగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించగా, ప్రెసిడెంట్‌గా అడ్వా శ్రీకాంత్, సెక్రటరీగా వేణు, కోశాధికారిగా సురేందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు కాలనీ వాసులు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో కాలనీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజల సహకారంతో కాలనీ సమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజల్లోకి వెళ్లాలి... సమస్యలు తీర్చాలి

-- బి ఎల్ ఏ లతో సమావేశమైన సోయం బాపూరావు

– ఆడే గజేందర్



**నేరడిగొండ జులై 26( ప్రజాజ్యోతి)::**నేరడిగొండ మండల కేంద్రం లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ -2లతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ సోయం బాపురావు, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథులుగా హాజరై, బి ఎల్ ఏ -2లకు పలు సూచనలు, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో బి ఎల్ ఎ -2ల పాత్ర అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేరడిగొండ మండల అధ్యక్షుడు ఏలేటి రాజశేఖర్ రెడ్డితో పాటు మండల పరిధిలోని బి ఎల్ ఏ 2లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ లో ఘనంగా కార్గిల్ అమరవీరులకు నివాళి

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 26, (ప్రజా జ్యోతి)**కార్గిల్ అమరవీరు లకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఘ నంగా నివాళులర్పించా రు. పాకిస్తాన్‌తో జరిగిన కార్గిల్ యుద్ధంలో అనేకమంది భా రత దేశ సైనికులు మృత్యు వాత పడ్డారు. ఈ మృతుల కు ఆదిలాబాద్ జిల్లా వాసులు నిధానంగా నివాళులర్పించారు. ఆదిలాబాద్‌లో కార్గిల్ స్తూపం వద్ద మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ ఘణం గా నివాళులు అర్పించారు. కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా ఆదిలా బాద్‌లోని వినాయక్ చౌక్‌లో ఉన్న కార్గిల్ స్తూపం వద్ద ఆ దిలాబాద్. మాజీ డిసిసి అ ధ్యక్షులు సాజిద్ ఖాన్, ఘ నంగా నివాళులు అర్పించారు. దేశం కోసం ప్రాణాలర్పిం చిన అమర వీరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించు కున్నారు. దేశ సరిహద్దుల్లో ప్రాణాలను సైతం లెక్కచే యకుండా పోరాడి దేశభ క్తిని చాటిన కార్గిల్ యోధుల వీరమరణం మరువలేనిదని యువత సైనికుల దేశభక్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని పి లుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చోడ లో ఘనంగావాసవి కన్యకా పరమేశ్వరి పూజలు





**ఇచ్చోడ, జూలై 26, (ప్రజా జ్యోతి )**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి ముగింపు పూజలు నిర్వ హించారు.అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలకేంద్రంలో స్థానిక హనుమాన్ సాయిఆలయంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి పీఠానికి గతవారం రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ముగింపు ఘట్టంలో భాగంగా పీఠంపై ప్రతిష్టించబడిన వాసవి అ మ్మవారిని మహిళలు హార తులతో సాగనంపారు. ఈ సందర్భంగా పూజారి బుక్క శ్రీనివాస్ మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి పీఠాన్ని ప్రతి 5 సంవత్సరాలకు ఓ సారి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు మండలాలకు, గ్రామాలకు తీసుకు వె ళుతూ, అక్కడ పీఠాన్ని నిలిపి వారం రోజుల పాటు మహిళల చేత అన్ని రకాల పూజలు నిర్వహిస్తున్నామని, దీప దూప నైవేద్యాలతో అన్ని రకాల అలంకరణల ను అమ్మవారికి చేయించడం జరుగుతుందని, అమ్మ వారిని ఆడ పడుచుగా భావించి చీర సారీ కట్న కాను కలతో వేరే ప్రాంతానికి తీసుకువెళ్లడం జరుగు తుంద ని, వైశస్వివా టినే సమాజ సేవా అని మేము సమాజానికి సహాయ కారులమని నేను షావుకారులగా రూపాంతరం చెందిందని, ప్రపంచంలో, దేశంలో ప్రజలం దరూ సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు చక్కగా పండాలని, అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడమే ఈ పూజ ముఖ్య ఉద్దేశ్యమని పూజారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గంగిశెట్టి సంతోష్, ఉపాధ్యక్షుడు ఉత్తర్వార్ రాజేందర్, అధ్యక్షుడు రాయి పల్లి సంతోష్, సంఘ సభ్యులు పత్తివార్ మహేష్, కత్తూరి సంజీవ్, కృష్ణ కు మార్, సతీష్, ము క్కా శ్రీనివాస్, కౌటిక్ వార్ మహేష్ డికొండ మహేష్, నరేష్, గందే శ్రీధర్, బచ్చువార్ రాజేష్, సంఘ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రస్తుతం పెద్ద కార్పొరేట్ సంస్థలు, బహుళజాతి కంపెనీలు లాభాల కోసం కార్మికులపై భారాన్ని మోపుతున్నాయి

### ఏఐటీయూసీ మహాసభల కార్మిక ప్రదర్శనను విజయవంతం చేయాలి

### మంచిర్యాల జిల్లా కార్యవర్గ సమావేశంలో నాయకుల పిలుపు




**మంచిర్యాల, 26, జులై (ప్రజాజ్యోతి):** ప్రస్తుతం పెద్ద కార్పొరేట్ సంస్థలు, బహుళజాతి కంపెనీలు లాభాల కోసం కార్మికులపై భారాన్ని మోపుతున్నాయని, ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) మంచిర్యాల జిల్లా 4వ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మంచిర్యాలలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎం.డి. అక్బర్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు మాట్లాడారు. ఆగస్టు 2న మంచిర్యాలలో ఏఐటీయూసీ జిల్లా 4వ మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు ఉదయం ఐబీ సెంటర్ నుంచి భారీ కార్మిక ప్రదర్శన చేపట్టనున్నామని, జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రదర్శనను, మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ప్రస్తుతం పెద్ద కార్పొరేట్ సంస్థలు, బహుళజాతి కంపెనీలు లాభాల కోసం కార్మికులపై భారాన్ని మోపుతున్నాయని, ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, ఔట్‌సోర్సింగ్ విధానాలతో పాటు కార్మిక హక్కులపై దాడులు పెరుగుతున్నాయని విమర్శించారు. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, సమాన హక్కుల సాధన కోసం పోరాటాలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. అంతర్జాతీయ కార్మిక ఐక్యతను బలోపేతం చేసి, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో ముస్కే సమ్మయ్య, కలిందర్ అలీ ఖాన్, కె. వీరభద్రయ్య, మిట్టపల్లి పౌలు, దాగం మల్లేష్, ఎస్కే బాజీ సైదా, సలేంద్ర సత్యనారాయణ, కొట్టే కిషన్‌రావు, భీమనాధుని సుదర్శన్, జాడి పోషం, దొడ్డిపట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## యువత పోరాటమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి**



**మంచిర్యాల, 26, జులై (ప్రజాజ్యోతి):** యువత పోరాటమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి అని అన్నారు . నీట్ పేపర్ లేకేజీ కి వ్యతిరేకంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేసి నీట్ విద్యార్థులను ఆదుకోవాలని దేశం లోని యువత పార్లమెంట్ ముట్టడికి పిలుపునిచ్చిందని, ఈ ఉద్యమానికి వేలాది మందిగా తరలి మద్దతు గా నిలిచిందన్నారు ఉద్యమం ఉదృతం కావడం తో కేంద్రం నిరసన కారులతో చర్చలు జరిపి డెడ్ లైన్ పెట్టింది డెడ్ లైన్ కు ముందే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారని తెలిపారు. యువకులు తలుచుకుంటే దేశ రాజాకీయాలె తల క్రిందులు అవుతాయాని టిఆర్పి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి హెచ్చరించారు. సుప్రీం కోర్ట్ సీ.జె.ఐ యువత బద్ధకస్థులు బొద్దింక పురుగుల్లా తయారు అయ్యారు అనే విమర్శలకు కారనంగా ఈ జెంజి ఉద్యమానికి దారి తీసిందని “యూత్ పవర్ ఈస్ నేషనల్ పవర్” యువత తలుచుకుంటే ఏదైనా సాదిస్తారాని ఈ ఉద్యమం ద్వారా తెలిసు కోవాలని ఇకనైనా కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ లు బాధ్యత గా పని చేయాలని కోరారు.

## ఫిన్లాండ్ వెళ్లొచ్చిన ఉపాధ్యాయులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి





**జన్నారం, జూలై 26 (ప్రజాజ్యోతి)** విదేశీ విద్య అధ్యయనానికి ఫిన్లాండ్ వెళ్లొచ్చిన ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి నిర్వహించనున్నారు. ఈ నెల 28న మంగళవారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో తెలంగాణ విద్యాశాఖ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఫిన్లాండ్‌లో అధ్యయనం చేసిన అక్కడి విద్యా విధానం, అనుభవాలపై జన్నారం మండలం నుండి కిష్టాపూర్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ దాముక కమలాకర్,అక్కపెల్లి గూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ తో సీఎంతో చర్చించనున్నారు. జిల్లాలో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన మండలాల్లో జన్నారం మండలం రెండవ స్థానంలో ఉంది. ఈ రెండు పాఠశాలల్లో ప్రైవేటు నుండి ఎక్కువ మంది విద్యార్థులు చేరడమే ఇందుకు కారణమని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బానవత్ రాజేందర్,కిష్టాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయకుమార్ తో పాటు ఉపాధ్యాయులు ఎంపికైన ఇద్దరు టీచర్లను అభినందించారు.

# పర్యటనలు కాదు.. సింగరేణికి రావాల్సిన బకాయిలు సాధించాలి

**సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్ బోర్డ్ మెంబర్ కామ్రేడ్ మంద నరసింహారావు**



**మంచిర్యాల, 26, జూలై (ప్రజాజ్యోతి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణికి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయించి, పెండింగ్‌లో ఉన్న కొత్త బొగ్గు గనులకు అనుమతులు సాధించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్ బోర్డ్ మెంబర్ కామ్రేడ్ మంద నరసింహారావు డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లో ఆదివారం సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు, వేజ్ బోర్డ్ మెంబర్ కామ్రేడ్ మంద నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తుమ్మల రాజారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కామ్రేడ్ మంద నరసింహారావు మాట్లాడుతూ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కలు సింగరేణిలో పర్యటనలు చేయడానికే పరిమితం కాకుండా, సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న కొత్త గనులకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు సాధించేందుకు ప్రజాప్రతి నిధులు చొరవ చూపాలని కోరారు. లేకపోతే సంస్థ ఆర్థికంగా మరింత నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. డిపెండెంట్ ఉద్యోగ నియామకాల విషయంలో మార్చి నెల వరకు మాత్రమే ఆఫీస్ ఆర్డర్లు జారీ చేయడంతో మిగిలిన అభ్యర్థులు ఇంకా ఎదురుచూస్తున్నారని తెలిపారు. విజిలెన్స్ ఎంక్వైరీ పేరిట నిలిపివేసిన డిపెండెంట్ నియామకాలకు కూడా ఆలస్యం చేయకుండా, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా కాకుండా సింగరేణి యాజమాన్యమే నేరుగా ఆఫీస్ ఆర్డర్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డును ప్రతి నెలా నిర్వహించాలని, వివిధ కారణాలతో దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులను నిరాశపరచకుండా ఇన్‌వాలిడేషన్ శాతాన్ని పెంచాలని కోరారు. కొందరిని నెలలు తరబడి సర్వేస్ డ్యూటీలో కొనసాగిస్తూ కాలయాపన చేయకుండా, వారి ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని మెడికల్ బోర్డు ద్వారా తగిన నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తుమ్మల రాజారెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్, బ్రాంచ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్, నరేల్ల వెంకటరెడ్డి, పేరుక సదానందం తదితర నాయకులతో పాటు వివిధ గనుల నుంచి హాజరైన కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్‌కు ఘన నివాళులు

**రిజర్వేషన్స్ డే సందర్భంగా బీఎస్పీ ఆధ్వర్యంలో నివాళులు**



**మంచిర్యాల, 26, జూలై (ప్రజాజ్యోతి):** రిజర్వేషన్స్ డే సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్ట్ సమావేశ ప్రాంగణంలో ఛత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, కొల్హాపూర్ సంస్థానంలో బహుజన వర్గాలకు దేశంలోనే తొలిసారిగా అధికారి కంగా 50 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన మహనీయుడు ఛత్రపతి సాహు మహారాజ్ అని కొనియాడారు. రిజర్వేషన్స్ డేను గుర్తు చేసుకోవడం అంటే ఆయన ఆశయాలు, సామాజిక న్యాయం పట్ల చూపిన నిబద్ధతను కొనసాగించడమేనని అన్నారు. సామాజిక సమానత్వం, విద్య, ఉపాధి అవకాశాల కోసం ఛత్రపతి సాహు మహారాజ్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన చూపిన మార్గంలో నేటి తరాలు ముందుకు సాగాలని రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజక వర్గం ఇన్‌చార్జ్ గోలేటి నారాయణ, బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షుడు దాగం శ్రీనివాస్, మందమర్రి మండల అధ్యక్షుడు ఎండీ రహీం బాబాతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిర్పూర్ (టి) రైల్వే స్టేషన్ లో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరుగు తుందని అందిన పక్క సమాచారం మేరకు

**తనిఖీ చేస్తున్న సివిల్ సప్లై అధికారుల పై దాడి,దుర్భాషలాడి బెదిరించి విధులకు ఆటంకం కల్పించి**

**అధికారులు స్వాధీనం చేసుకున్న బియ్యం బస్తాలను బలవంతంగా సింగరేణి ఎక్స్ప్రెస్ రైలు ఎక్కించి పరారైన ఘటనపై:**

**స్థానికులు దేవాజి అతని భార్య మరి కొంతమందిపై:**

**అక్రమ రవాణా, విధులకు ఆటంకం క్రింద కేసు నమోదు చేసిన ఎస్ఐ, డి.సాగర్ :**



**జూలై 26, సిర్పూర్(టి) నియోజ కవర్గ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) లో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జోరుగా కొన సాగుతుందని అందిన పక్కసమా చారం మేరకు సివిల్ సప్లై అధికా రులు సిర్పూర్(టి)రైల్వే స్టేషన్ లో తనిఖీ చేపట్టారు. తనిఖీలు చేస్తున్న అధికారులకు దొరికిన బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నారు అధికారులపై దాడి చేసి, దుర్భాషలాడి,బెదిరించి వారి వద్ద నుండి బియ్యం బస్తాలను బలవంతంగా లాక్కొని సింగరేణి ఎక్స్ప్రెస్ రైలులో ఎక్కించి పరారైన ఘటనపై స్థానికులు దేవాజి అతని భార్య మరియు కొంతమందిపై ప్రభుత్వ అధికారుల విధులకు అటంకం, అక్రమ రవాణా కింద సిర్పూర్ (టి)పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిందని సిర్పూర్ (టి) ఎస్ఐ,డి.సాగర్ తెలిపారు. పిడిఎస్ బి ఎం అక్రమ రవాణా లేదా అధికారుల విధులకు ఆటంకం కల్పితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

# ఏకగ్రీవంగా నాలుగో తరగతి ఉద్యోగుల డివిజన్ ఎన్నికలు





**ఆదిలాబాద్ టౌన్, జూలై 27( ప్రజా జ్యోతి )** గిరిజన సంక్షేమ శాఖ నాలుగో తరగతి ఉద్యోగుల ఆదిలాబాద్ డివిజన్ ఎన్నికలను టిఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన డివిజన్ కార్యవర్గం ఎన్నికలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.సీతారాం, ఉపాధ్యక్షులుగా కే.విక్రం, మేస్త్రం మారుతి, గీసావార్ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా కొమ్ర జ్ఞానేశ్వర్, సహాయ కార్యదర్శిగా యు.గిరిధర్, ప్రచార కార్యదర్శిగా ఎస్. హైదర్, కోశాధికారిగా జక్కుల శ్రీనివాస్, హాస్ కార్యదర్శి చంద్రభాగ, కార్యవర్గ సభ్యులు ఉషెన్ బాయి, భోజన్న, దాదారావు, శోభా, లక్ష్మి, సేలిస్, అశోక్, మనోహర్, లక్ష్మీ గోపాల్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.నవీన్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులకు అభినందనలు తెలుపుతూ శాలువాతో సత్కరించి , సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా నాలుగో తరగతి ఉద్యోగుల ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ క్లాస్ ఫోర్త్ ఎంప్లాయిస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కే బి సి నారాయణ, జిల్లా బాధ్యులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చింతల మానేపల్లి మండలం దిందా గ్రామ శివారులో పశువుల అక్రమ రవాణా జరుగు తుందని అందిన పక్క సమాచారం మేరకు

**ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సోదాలు నిర్వ హించగా ప్రాణహిత నది ఒడ్డున**

**ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తీసుకువచ్చి కట్టి వేయబడిన 12 ఆడ దూడలు,18 మగ దూడలను పట్టుకొని:బిబి**

**వాంకిడికి చెందిన మన్సూర్,ముక్తియార్, ఖాలిద్,మొయిన్, ఇప్ప శ్రీకాంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ, ఎం. కమలాకర్**




**జూలై 26, సిర్పూర్ (టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని చింతల మానేపల్లి మండలం దిందా గ్రామ శివారు నందు పశువుల అక్రమ రవాణా జోరుగా కొన సాగుతుందని చింతల మానేపల్లి పోలీసులకు అందిన పక్క సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చింతల మానెపల్లి ఎస్సై ఎన్ కమలాకర్ పోలీసులతో కలిసి సోదాలు నిర్వహించగా అక్కడ ప్రాణహిత నది ఒడ్డున ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తీసుకొచ్చి కట్టి వేయ బడిన 30 దూడలను పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ,ఎం. కమలాకర్ తెలిపారు. ఇందులో 12 ఆడ దూడలు మరియు 18 మగ దూడలు ఉన్నాయని అన్నారు. కట్టి వేయబడిన దూడల వద్ద ఉన్న ఇప్ప శ్రీకాంత్ ను విచారించగా మరొక నలుగురు వ్యక్తులు అయినటు వంటి వాంకిడికి చెందిన ఖలీద్, ముక్తియార్, మన్సూర్, మొయిన్ ల సహాయంతో ఇట్టి పశువులను మహారాష్ట్ర లోని వివిధ ప్రాంతాలలో రైతుల నిర్లక్ష్యంతో రోడ్లపై తిరుగుతున్నటు వంటి పశువులను,దొంగతనంగా తీసుకచ్చి,సమయం చూసి రాత్రివేళలో తెలంగాణలోని వివిధ ప్రాంతాల కు చెందిన వధ శాలలకు అమ్మి సొమ్ముచేసుకోవడానికి అక్కడ ఉంచినట్లు, తెలిపారు.ఈ ఐదుగురు వ్యక్తులు పశువులను అక్రమంగా తరలిస్తున్న ట్లుగా తమ నేరాన్ని ఒప్పుకున్నారని తెలిపారు. వాంకిడికి చెందిన మన్సూర్ , ముక్తియార్,ఖలీద్, మొయిన్, అదేవిధంగా ఇప్ప శ్రీకాంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ, ఎం.కమలాకర్ తెలిపారు.చింతల మానేపల్లి ఎస్సై, ఎం. కమలాకర్ మాట్లాడుతూ....అక్రమంగా పశువులను తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఇలాంటి అక్రమ కార్య కలాపాలు నిర్వహించే వారిపై కఠిన చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలు కొనసాగించే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ, ఎం.కమలాకర్ తెలిపారు.

## 6 వ వార్డు అభివృద్దే నా లక్ష్యం : కౌన్సిలర్. వన్నెపాగ ఉషా విజయ్ కుమార్..

**శంకర్ పల్లి:** శంకర్ పల్లి మున్సిపల్ కేంద్రంలోని 6 వార్డు ( చిన్న శంకర్పల్లి) లో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, సహకారంతో కౌన్సిలర్ ఉషా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 6 లక్షల రూపాయలు నిధులతో నూతనంగా భూగర్భ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వార్డు ప్రజలతో కలిసి పూజ చేసి కొబ్బరి కాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఉషా విజయ్ కుమార్ మాట్లాడుతూ. నాపై నమ్మకం ఉంచి నన్ను ఆశీర్వదించిన నా వార్డు ప్రజల కొరకు ఎల్లప్పుడూ అభివృద్ధి దిశగా పని చేస్తా

# విద్యను వ్యాపారంగా మార్చుతున్న ప్రకటనల సంస్కృతికి కళ్లెం వేయాలి

## విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్



**మంచిర్యాల, 26, జూలై (ప్రజాజ్యోతి):** విద్య అనేది వ్యక్తి జీవితాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన సాధనం. సమాజ అభివృద్ధికి, దేశ ప్రగతికి విద్యే మూలాధారం. అయితే ఇటీవలి కాలంలో విద్యా రంగం క్రమంగా వ్యాపార ధోరణి వైపు మళ్లుతోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఇంజినీరింగ్, మెడిసిన్, ఐఐటీ, నీట్, జేఈఈ, సివిల్స్, బ్యాంకింగ్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ అందించే కోచింగ్ సెంటర్లు భారీ ప్రకటనలతో విద్యను వ్యాపార వస్తువుగా మార్చే పరిస్థితి నెలకొన్నదని విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు. ప్రతి సంవత్సరం ప్రవేశ పరీక్షల ఫలితాలు వెలువడిన వెంటనే దినపత్రికలు, టెలివిజన్ ఛానళ్లు, డిజిటల్ మాధ్యమాల్లో కోచింగ్ సంస్థలు రంగురంగుల ప్రకటనలతో ప్రచారం నిర్వహిస్తున్నాయి. "ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ మా సంస్థదే", "టాప్-10లో మా విద్యార్థులే", "100 శాతం విజయం" వంటి ఆకర్షణీయ నినాదాలతో తల్లిదండ్రులను ప్రభావితం చేస్తున్నాయి. అయితే ఈ ప్రకటనల్లో చూపిస్తున్న ప్రతి విజయం నిజంగా ఆ సంస్థ శిక్షణ ఫలితమేనా అనే విషయంలో పారదర్శకత కనిపించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. కేవలం టెస్ట్ సిరీస్ రాసిన విద్యార్థులను కూడా తమ సంస్థ విద్యార్థులుగా చూపిస్తూ విజయాన్ని పూర్తిగా తమ ఖాతాలో వేసుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించే చర్య అని ఆయన పేర్కొన్నారు. ఒక విద్యార్థి విజయం వెనుక అతని కృషి, కుటుంబ సహకారం, పాఠశాల విద్య, వ్యక్తిగత ప్రతిభ వంటి అనేక అంశాలు ఉంటాయని, వాటిని విస్మరించి మొత్తం ఘనతను కోచింగ్ సెంటర్లు తమకే ఆపాదించుకోవడం సమంజసం కాదన్నారు. ఈ ప్రకటనల ప్రభావం మధ్యతరగతి, పేద కుటుంబాలపై ఎక్కువగా పడుతోందని ఆయన అన్నారు. తమ పిల్లలు కూడా టాపర్లు కావాలనే ఆశతో తల్లిదండ్రులు లక్షల రూపాయలు అప్పులు చేసి కోచింగ్ సెంటర్లలో చేర్పిస్తున్నారని, దీంతో కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు. అలాగే విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై కూడా ఈ ప్రకటనలు ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని వేణు మాధవ్ పేర్కొన్నారు. ప్రతిరోజూ టాపర్ల ఫోటోలు, భారీ ర్యాంకుల ప్రకటనలు చూస్తూ సాధారణ విద్యార్థులు తమను తాము తక్కువగా అంచనా వేసుకుంటున్నారని, ఆశించిన ఫలితాలు రాకపోతే నిరాశ, ఆందోళన, ఆత్మవిశ్వాసం కోల్పోవడం వంటి సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. కొన్ని సందర్భాల్లో విద్యార్థుల ఆత్మహత్యలకు కూడా తీవ్రమైన పోటీ వాతావరణం ఒక కారణంగా మారుతోందన్నారు. విద్యలో సమాన అవకాశాలు ఉండాలంటే ప్రకటనల ద్వారా అసత్య ప్రచారానికి అవకాశం ఇవ్వకూడదని ఆయన సూచించారు. కోచింగ్ సెంటర్ల మధ్య పోటీ నాణ్యమైన బోధనలో ఉండాలి తప్ప ప్రకటనల ఆర్భాటంలో కాదన్నారు. ప్రకటనల కోసం ఖర్చు చేసే భారీ నిధులను మెరుగైన అధ్యాపకులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, డిజిటల్ బోధన, విద్యార్థుల సంక్షేమానికి వినియోగిస్తే సమాజానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. దినపత్రికలు, టెలివిజన్ ఛానళ్లు కూడా సామాజిక బాధ్యతను గుర్తించాలని, తప్పుడు లేదా అతిశయోక్తి ప్రకటనలను ప్రచురించడం వల్ల వేలాది కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మీడియా సంస్థలు స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. ప్రభుత్వం, విద్యాశాఖ, వినియోగదారుల పరిరక్షణ సంస్థలు, ప్రకటనల నియంత్రణ సంస్థలు కలిసి కఠిన నిబంధనలు రూపొందించాలని వేణు మాధవ్ కోరారు. తప్పుడు విజయాల ప్రచారం, ర్యాంకుల దుర్వినియోగం, విద్యార్థుల ఫోటోలను అనుమతి లేకుండా ఉపయోగించడం వంటి చర్యలపై భారీ జరిమానాలు విధించాలని సూచించారు. అవసరమైతే దినపత్రికలు, టెలివిజన్, రేడియో, డిజిటల్ మాధ్యమాల్లో కోచింగ్ సెంటర్ల ఎంట్రన్స్ పరీక్షల ప్రకటనలను పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల విజయాలకు సంబంధించిన సమాచారం ప్రభుత్వ అధికారిక పోర్టల్ లేదా సంబంధిత విద్యాసంస్థల వెబ్‌సైట్లలో మాత్రమే పరిమితం చేయాలని అభిప్రాయపడ్డారు. విద్య అనేది సేవ తప్ప వ్యాపారం కాదని, విద్యార్థుల కలలను మార్కెటింగ్ సాధనంగా మార్చడం సమాజానికి మంచిది కాదని ఆళవందార్ వేణు మాధవ్ పేర్కొన్నారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే కృషి, క్రమశిక్షణ, సరైన మార్గదర్శకత్వమే అవసరమని, ప్రకటనలు కాదన్నారు. విద్యా రంగంలో నైతిక విలువలు, పారదర్శకత, సమాన అవకాశాలను కాపాడేందుకు కోచింగ్ సెంటర్ల ప్రకటనలను కఠినంగా నియంత్రించడం లేదా రద్దు చేయడం అత్యవసరమని, విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల నమ్మకం, సమాజ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదే నిజమైన విద్యా సంస్కరణకు నాంది అవుతుందని విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు .

## కార్గిల్ వీరుల త్యాగాలకు ఏబీవీపీ నివాళి




**మంచిర్యాలరూరల్ జూలై26(ప్రజాజ్యోతి)** కార్గిల్ యుద్ధంలో దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన అమర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మంచిర్యాల నగర శాఖ ఆధ్వర్యంలో శనివారం కార్గిల్ విజయ దివాస్‌ను ఘనంగా నిర్వహించింది.ఈసందర్భంగా స్థానిక బస్టాండ్ నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాలు, కొవ్వొత్తులు పట్టుకుని దేశభక్తి నినాదాల మధ్య ర్యాలీ నిర్వహించారు. అనంతరం బెల్లంపల్లి చౌరస్తాలో కార్గిల్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి,రెండు నిమిషాల మౌనం పాటించి ఘనంగానివాళులర్పించారు.ఈసందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు ప్రదర్శించిన అపార ధైర్యసాహసాలు దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువత దేశభక్తి,జాతీయ సమైక్యత విలువలను అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా వ్యవస్థ ప్రముఖ్ చెట్టి శ్రీనివాస్, నగర సంఘటన కార్యదర్శి కురువ మహేష్ సాగర్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.